# 8

## సంఘము :

# మంచి మనిషి మరియు సంఘం

### సాధారణమైన ఉద్దేశం

1. నైతికమైన మనుష్యుడు రక్షింపబడే అవకాశాన్ని గూర్చి జనాభిప్రాయమేమి?
2. సంఘానికి వెలుపట మృతి చెందిన మంచి పౌరుని గూర్చిన జనాభిప్రాయమేమి? సంఘానికి వెలుపట మంచిగా ఆదరించే మనిషి చనిపోతే; మతశాఖలన్నిటి విషయంలో దయగా ఉండేవాడు, సంఘంతో ఎన్నడు ఏకంగా ఉండని వ్యక్తి చనిపోతే జనులు ఏమంటారు?

### దేవుని ఆలోచనలకు వ్యతిరేకంగా మనుష్యుని ఆలోచనలు

1. **ఈ తారతమ్యాన్ని యెషయా చూపుతున్నాడు. యెషయా 55:8, 9ని కంఠత చేయి.**
2. **సౌలు తన సొంత ఆలోచనలను వెంటాడినప్పుడు, అతడేమి చేశాడు (అపొ. 26:9, 10)?**
3. **అతని శీలాన్ని బైబిలు వర్ణించే మంచి మనిషిని పేర్కొనుము (అపొ. 10:1).**
   - ఎ. అతని భయభక్తులు, ధర్మ కార్యములు, ప్రార్థనలను గూర్చి ఏమి (అపొ. 10:2)? నేడు ఎవడైనా అతని మించిపోగలడా? తన ఆదర్శ జీవిత విధానాన్ని గూర్చి అతని వర్తమానికుడు ఏమని తెలిపాడు (అపొ. 10:22ఎ)?
   - బి. అతని ప్రార్థనలు, ధర్మ కార్యాలను గూర్చి దేవుడు ఎలా తలంచాడు (అపొ. 10:4బి)?
   - సి. అయినా, ఆ మంచి మనిషి ఎవరి కొరకు పంపాడు? ఎందుకు (అపొ. 10:5; 11:13, 14)? ఏ మంచి మనిషియైనా అతని మించిపోగలడా? మంచి మనుష్యులందరు ఏమి చేయాలి (2 థెస్స. 1:8)?
   - డి. రక్షింపబడడానికి అతడు ఏమి చేయాలి (అపొ. 11:14; 10:34, 35, 43, 48)? దేవుడు వ్యక్తులను, శీలాన్ని గౌరవిస్తాడా (అపొ. 10:346బి, 35)?
   - ఇ. లోకంలో మంచి వ్యక్తులనబడేవారిలో ప్రతి ఒక్కరు ఏమి చేయాలి (మార్కు 16:16)?

## మంచి మనిషి సంఘానికి వెలుపట రక్షింపబడనేరడు

1. **"సంఘము" అనే పదానికి అర్థమేమి? "పిలువబడినవారు."**
   - ఎ. దేనిచేత దేనిలోనికి పిలువబడ్డారు (2 థెస్స. 2:13, 14; 1 పేతురు 2:9)?
   - బి. సంఘం లేకుండ ఒకడు రక్షింపబడినట్టయితే, ఏమి లేకుండ అతడు రక్షింపబడ్డాడు (2 థెస్స. 2:14)? దేనిలోనుండి పిలువబడకుండగనే అతడు రక్షింపబడ్డాడు (1 పేతురు 2:9బి)?
2. **ఎవరియందు దేనివలన అందరు విమోచింపబడ్డారు (ఎఫెసీ. 1:7; 1 పేతురు 1:18, 19)?**
   - ఎ. విమోచించే రక్తం ఒకని ఎలా చేరుతుంది (రోమా 6:3, 4)?
   - బి. ఒకడు దేనిలోనికి బాప్తిస్మం పొందుతాడు (1 కొరింథీ. 12:13; కొలస్సీ. 1:18ఎ)?
     - (1) ఈ విధేయత చూప నవసరత లేకుండ ఎవని "మంచితనమైనా" కాపాడుతుందా (హెబ్రీ. 5:9)?
     - (2) సంఘం వెలుపట ఒకడు రక్షింపబడినట్టయితే, అతడేమి లేకుండ రక్షింపబడతాడు (రోమా 6:3, 4)?
3. **ఏది క్రీస్తు శరీరమైయుంది (ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:18)?**
   - ఎ. ఈ శరీరంలో ప్రతి క్రైస్తవుడు ఏమైయుంటాడు? (రోమా 12:4, 5)? క్రీస్తు శరీరంలోనికి ఒకడు ఏ విధంగా ప్రవేశిస్తాడు (1 కొరింథీ. 12:13)?
   - బి. క్రీస్తుతో శరీరంగా జతకూడకుండ ఒకడు రక్షింపబడగలడా (ఎఫెసీ. 2:16)? శిరస్సైయున్న క్రీస్తుతో సంబంధం లేకుండ ఒకడు రక్షింపబడ గలడా (ఎఫెసీ. 1:22బి, 23)?
4. **ఎవరియందు అందరు సమాధానపరచబడతారు (2 కొరింథీ. 5:18)?**
   - ఎ. దేవుడు అందరిని ఎందులో సమాధానపరచతాడు (ఎఫెసీ. 2:16)? ఎల్లరిని సమాధానపరచే ఆ శరీరం ఏదైయుంది (కొలస్సీ. 1:18)?
   - బి. సమాధానపరచబడే ఈ శరీరంలోనికి ఒకడు ఎలా ప్రవేశిస్తాడు (1 కొరింథీ. 12:13)?
     - (1) యూదులను, అన్యజనులను దేవుడు ఎందులో సమాధానపరచుతాడు (ఎఫెసీ. 2:16)?
     - (2) అలా సమాధానపరచబడకుండ ఎవడైనా రక్షింపబడగలడా (2 కొరింథీ. 5:20బి)?
5. **ఎవరివలన అందరు రక్షింపబడతారు (లూకా 19:10; 1 తిమోతి 2:5, 6)?**
   - ఎ. క్రీస్తు దేనికి రక్షకుడైయున్నాడు (ఎఫెసీ. 5:23)?
   - బి. ఒకడు ఆ శరీరంలోనికి ఎలా ప్రవేశిస్తాడు (1 కొరింథీ. 12:13). సంఘం లేకుండ ఒకడు రక్షింపబడినట్టయితే, అతడు రక్షకుడు లేకుండ రక్షింప బడినవాడు కాడా?

6. **రక్తమువలన పొందిన మూడింటిని పేర్కొనుము (మత్తయి 26:28; రోమా 5:9; 1 యోహాను 1:7)?**
   ఎ. రక్తంతో సంపాదించింది ఏమి (అపొ. 20:28)? రక్తం ఒకని ఎలా చేరుతుంది (రోమా 6:3, 4)?
   బి. మనిషి మరి యింకా దేనిలోనికి బాప్తిస్మం పొందాదు (1 కొరింథీ. 12:13)?
      (1) రక్షణలో రక్తమునకు ఉన్న పాత్ర ఏది (హెబ్రీ. 9:22బి)?
      (2) సంఘం లేకుండ ఒకడు రక్షింపబడినట్టయితే ఏ మూడు సంగతులు లేకుండా అతడు రక్షింపబడ్డాడో పేర్కొనుము?
7. **దేవుని కుటుంబమేది (1 తిమోతి 3:15)? వారసులెవరు (రోమా 8:16, 17)? సంఘమనే దేవుని కుటుంబానికి వెలుపట ఒకడు రక్షింపబడగలడా?**

### ఆలోచింపవలసిన సంగతులు

1. **సంఘం రక్షిస్తుందా లేక సంఘంలో క్రీస్తు రక్షిస్తాడా (ఎఫెసీ. 5:23)?**
2. **మతశాఖలు లేకుండ మనుష్యులందరు రక్షింపబడగలరా?**